GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : బుధవారం- ఫిబ్రవరి 07-2024 పేజీలు : 3

## కర్నాటక సిఎం కు పదివేల రూపాయలు జరిమానా

**టీ మీడియా, ఫిబ్రవరి 6, బెంగళూరు :**



రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కర్ణాటక హైకోర్టు రూ. పదివేల జరిమానా విధించింది. తమపై నమోదైన క్రిమినల్ ప్రాసిక్యూషన్‌ను రద్దు చేయాలని కోరుతూ సిఎం సిద్ధరామయ్య, తదితరులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు జస్టిస్ కృష్ణ దీక్షిత్ బెంచ్ మంగళవారం కొట్టివేసింది. ఈ కేసులో సిద్ధరామయ్య సహా కేబినెట్ మంత్రులు ఎం.బి. పాటిల్, రామలింగారెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రణదీప్ సూర్జేవాలాకు ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధించింది. నలుగురిని ప్రజాప్రతినిధుల కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది. మార్చి 6న సిఎం సిద్ధ రామయ్య, 7న రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి, 11న కాంగ్రెస్ కర్నాటక ఇన్‌చార్జి రణదీప్ సూర్జేవాలా, 16న పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి. పాటిల్ కోర్టులో హాజరుకావాలని ఆదేశించింది. బెలగావికి చెందిన సంతోష్ పాటిల్ కాంట్రాక్టర్, బిజెపి నేత. ఆయన ఉడుపిలోని హోటల్‌లో 2022 ఏప్రిల్ 12న ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంతోష్ పాటిల్ ఆత్మహత్య కేసులో అప్పటి మంత్రి కెఎస్. ఈశ్వరప్పను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి బసవరాజ్ బమ్మై అధికారిక నివాసానికి కాంగ్రెస్ నేతలు 2022 ఏప్రిల్‌లో పాదయాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే.



## బిఆర్ఎస్‌కి బిగ్ షాక్ ఇచ్చిన సిట్టింగ్ ఎంపీ

- కాంగ్రెస్‌లో చేరిన వేంకటేష్ నేత

**టి మీడియా, ఫిబ్రవరి 6, ఢిల్లీ :**

రాజకీయాల్లో జంపింగ్‌లు సర్వసాధారణం. అందులోనూ అధికారపార్టీ అందరినీ అయస్కాంతంలా లాగేస్తుంటుంది. ఎప్పుడెప్పుడు ఆ పార్టీలోకి జంప్ అవుదామా అని నేతలు తహతహలాడుతుంటారు. అయితే పార్లమెంటు ఎన్నికల ముందు పక్క పార్టీ నేతలను అక్కున చేర్చుకుంటోంది హస్తం పార్టీ. తాజాగా ఏకంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

మొన్నటి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌లోకి రాష్ట్రవ్యాప్తంగా వలసలు కొనసాగుతున్నాయి. అలా వలస వచ్చే వాళ్లలో సొంత పార్టీలో అసంతృప్తిగా ఉన్న నేతలు కొందరైతే.. అధికారపార్టీ మీద మోజుతో వచ్చే వాళు మరికొందరు. కారణం ఏదైనా వచ్చే నేతలను కలుపుకుని ముందుకుపోయే ఆలోచనలో ఉంది హస్తం పార్టీ. ఈ క్రమంలోనే పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇంటికి వెళ్లారు ఎంపీ వెంకటేష్. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్.. వెంకటేష్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతం పలికారు. ఎంపీతోపాటు మరికొందరు బీఆర్ఎస్ కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా చెన్నూరు నుంచి పోటీ చేసి ఓడిపోయిన వెంకటేష్ నేత.. అతర్వాత మారిన రాజకీయ పరిణామాలతో పెద్దపల్లి ఎంపీగా పోటీ విజయం సాధించారు. ప్రస్తుత పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎంపీగా వెంకటేష్ నేత కొనసాగుతున్నారు. ఇక, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. అయితే, లోక్‌సభ ఎన్నికల వేళ సిట్టింగ్ ఎంపీ పార్టీ మారడం బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మా నీళ్లు మాకే..!

## కృష్ణా నదీ జలాల వాటపై కేసీఆర్ మరో పోరాటం..




### నల్లగొండలో 13న భారీ భహిరంగ సభ

**టి మీడియా, ఫిబ్రవరి 6, హైదరాబాద్ :**

కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు సిద్ధమవుతున్నారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లేలా.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు.. ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతకాడికైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే.. నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలది.. తెలంగాణ ఉద్యమ కారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబికి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని%ౌా% కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామని.. ప్రజా క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో కృష్ణా బేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రముఖులతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా నదిపై ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబి కి అప్పగించడం వల్ల రాష్ట్ర రైతాంగానికి తలెత్తే నష్టాలు పర్యవసానాలు పై చర్చ నిర్వహించారు. కృష్ణా ప్రాజెక్టులు నదీ జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడుకునేందుకు.. రాష్ట్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేఖ వైఖరిపై చేపట్టవలసిన తదుపరి కార్యాచరణపై కేసీఆర్ నేతలందరికీ దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాగునీరు తాగునీటి హక్కులకోసం పోరాడడమే కాకుండా.. "మా నీళ్లు మాకే" అనే ప్రజా నినాదాన్ని స్వయంపాలన ప్రారంభమైన అనతికాలంలోనే నిజం చేసి చూయించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కేఆర్ఎంబి పేరుతో కృష్ణా నదీ ప్రాజెక్టులపై తెలంగాణ కున్న హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కేంద్రం వత్తిళ్ళను తట్టుకుంటూ పదేండ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేసారు. దీన్ని ప్రజా మద్దతుతో తిప్పికొడుతామన్నారు. తద్వారా హైదరాబాద్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర?పు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావలసిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎంతదాకనైనా పోరాడాల్సిందేనని కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ ఉన్నత స్థాయి సమావేశం తీర్మానించింది.

## అనుభవం ఎందుకు పనికొస్తుంది

- ప్రత్యేక హెూదా పై అసెంబ్లీలో సీఎం జగన్

**టి మీడియా, ఫిబ్రవరి 6, అమరావతి :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అసెంబ్లీ సాక్షిగా ప్రత్యేక హెూదాపై మరోసారి స్పందించారు. విభజన చట్టంలో కనీసం హెూదా అంశాన్ని రాసి ఉంటే బాగుండేది!.. కోర్టుకు వెళ్లయినా సరే సాధించుకునే వీలు ఉండేది!.. ఇప్పుడు, కేంద్రం ఇస్తే తప్ప మాట్లాడలేని పరిస్థితి నెలకొందని.. అందుకే కేంద్రంలో ఏపార్టీకీ పూర్తి మెజార్టీ రాకూడదని కోరుకుంటున్నామని జగన్ పేర్కొన్నారు. అప్పుడైనా సరే నిధులు, హెూదాపై మాట్లాడే వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు పాలన అనుభవంపై సీఎం జగన్ సెటైర్లు వేశారు. మాట్లాడితే 14ఏళ్లు అంటారు, ఎందుకు పనికొస్తుంది ఆ అనుభవం.. అనుభవం లేకపోయినా అందరూ ఆశ్చర్యపోయే పాలన అందిస్తున్నామంటూ జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి పెద్దనగరాలు అవసరమని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రానికి చెన్నై, బెంగళూరు హైదరాబాద్ లాంటి మహానగరం ఉండాలన్నారు. ప్రతి రాష్ట్రానికి ఎకనామిక్ పవర్ హౌస్ ఉండాలి.. హైదరాబాద్‌ను కోల్పోవడం వల్ల చాలా నష్టపోయామని.. అందుకే విశాఖపై ఎక్కువ ఫోకస్ చేస్తున్నామన్నారు. విశాఖపై అసెంబ్లీలో మరోసారి మాట్లాడిన జగన్.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరులాంటి నగరాలు ఉంటేనే ఆదాయం వస్తుందన్నారు. హైదరాబాద్ కోల్పోవడం వల్ల మనం ఏటా 13వేల కోట్లు నష్టపోతున్నాం.. అందుకే విశాఖ కావాలని పట్టుబడుతున్నానని జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర విభజనతో ఏపీ తలసరి ఆదాయం తగ్గిపోయిందని సీఎం జగన్ పేర్కొన్నారు. తెలంగాణతో పోల్చితే ఏపీకి తక్కువ ఆదాయం వస్తుందని.. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించారన్నారు. ప్రత్యేక హెూదాను చట్టంలో చేర్చలేదని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రత్యేక హెూదా ఎండమావిగా కనిపిస్తోందని తెలిపారు. 2024 జూన్‌లో మళ్లీ వైసీపీ ప్రభుత్వం కొలువుదీరుతుందని జగన్ ధీమా వ్యక్తంచేశారు. ఇదే సభలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతామన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నాయి..

గత ఐదేళ్లలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నామని.. కరోనాతో ఆదాయం తగ్గి ఖర్చులు పెరిగాయన్నారు. ఐదు ప్రజా బడ్జెట్లు ప్రవేశపెట్టాం.. కేంద్రం నుంచి రావాల్సిన పన్నుల వాటా నిధులు తగ్గాయన్నారు. మూడేళ్లలో రూ.66 వేల కోట్ల ఆదాయం కోల్పోయామని.. ప్రపంచంలోని అన్ని దేశాలకూ అప్పులు పెరిగాయని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి అందిన కేంద్ర పన్నుల వాటా 35 శాతమని.. వైసీపీ హయాంలో రాష్ట్రానికి అందిన వాటా 31.5 శాతమని పేర్కొన్నారు.



## జగన్ పాలనలో పోలీసులకూ భద్రత కరువు

- టీడీపీ అధినేత చంద్రబాబు

**టీ మీడియా, ఫిబ్రవరి 6, అమరావతి :**

ఏపీలో పోలీసులకూ భద్రత కరువయిందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. అన్నమయ్య జిల్లాలో స్మగర్ల దాడిలో పోలీసు ఉద్యోగం చేస్తూ విధుల్లో ఉన్న గణేశ్‌ను హతమార్చడం బాధాకరమని పేర్కొన్నారు. గణేశ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మగ్లర్లకు టికెట్లిచ్చే జగన్ ప్రభుత్వంలో ఎవరికి భద్రత లేదని విమర్శించారు. స్మగ్లర్లు, గూండాలకు సీఎం ప్రాధాన్యమిస్తుంటే పోలీసులను లెక్క చేస్తారా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం రాష్టంలో టాస్క్‌ఫోర్స్‌ను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేయడం వల్ల స్మగ్లర్లు రెచ్చిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎర్రచందనం స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జగన్ పాలన ఎర్రచందనం స్మగ్లర్ల పాలిట స్వర్ణయుగంగా మారిందని నారా లోకేశ్ ఆరోపించారు. స్మగ్లింగ్‌కు ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసిందని దుయ్యబట్టారు. కానిస్టేబుల్ గణేశ్‌ను చంపడం మాఫియాల దారుణాలకు పరాకాష్ట అని అన్నారు.

## నన్నూ..నా పార్టీని టచ్ చేసి చూడు..!

- సీఎం రేవంత్‌కు కేసీఆర్ ఛాలెంజ్

**టీ మీడియా, ఫిబ్రవరి 6, హైదరాబాద్:**



తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి వెళ్లేలా చేస్తున్నారంటూ గులాబీ నేతలు మండిపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఈ అంశానికి సంబంధించి కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం కృష్ణా పరివాహక ప్రాంతం నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చిన 10 ఏళ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదని అన్నారు.

ఆనాడే చెప్పిన ప్రాజెక్ట్‌లు మాకు అప్పగించాలని లేదంటే మేమే నోటిఫై చేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ నన్ను బెదిరించారు. కావాలంటే తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టుకో నా ప్రభుత్వాన్ని రద్దు చేస్తా తెలంగాణకు అన్యాయం చేస్తా అంటే అస్సలే ఊరుకోను.. ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేదని ఆనాడే చెప్పిన. నన్ను వ్యక్తిగతంగా, బీఆర్ఎస్ పార్టీని కొత్త సీఎం ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారు. నన్ను నా పార్టీని టచ్ చేయడం నీతో కాదు నీ కంటే హేమా హేమీలనే ఎదుర్కొన్న చరిత్ర మాకున్నది.. రాష్ట్రాన్ని పదేళ్లు పదిలంగా కాపాడుకున్నం%ౌా% దాన్ని పరాయి వాళ్ల పాలు చేస్తున్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఏనాడూ వెనక్కు పోడు ఉడుత బెదిరింపులకు భయపడను%ౌా% ముందు ముందు ఏందో చూద్దాం తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేయాలో నాకు బాగా తెలుసు" అంటూ కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఆయిల్ ఫామ్ దేశీయ రైతులను ఆదుకోవాలి

- గిట్టుబాటు ధర కల్పించి, జీవనోపాధికి భరోసా ఇవ్వాలి
- ప్రధాన మంత్రి కి లేఖ రాసిన ఎంపీ నామ

**టి మీడియా, ఫిబ్రవరి 6,ఖమ్మం బ్యూరో : :**



దేశీయంగా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కోరారు. ఎంపీ నామ ఈ మేరకు ప్రధాన మంత్రి కి ప్రత్యేకించి, లేఖ రాశారు. ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించిన వయబిలిటీ మద్దతు ధరను సవరించడం ద్వారా ఆయిల్ పామ్ రైతులకు లాభదాయ కమైన ధర కల్పించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించి, ఆదుకోవాలన్నారు. దేశీయ ఆయిల్ ఫామ్ రైతులను రక్షించడానికి సీపీవో (క్రూడ్ పామ్ ఆయిల్)పై దిగుమతి సుంకాలు విధించడం ద్వారా దేశీయ రైతులనుఅదుకోవచ్చని నామ పేర్కొన్నారు. దేశంలో ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధిని సాధించడానికి, రైతుల జీవనోపాధి మెరుగు పడాలంటే "డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం"ను రూపొందించి, దిగుమతి సుంకాలను మళ్లీ విధించాలన్నారు. తద్వారా అనవసరమైన

మిగతా 3లో...

## బ్రాహ్మణ పరిషత్ పై శ్వేత పత్రం విడుదల చెయ్యాలి

### గత ఎన్నికల్లో లబ్ది కోసమే దరఖాస్తులు స్వీకరణ

- ఎడాది కీ రు 100కోట్లు అంటూరు 40కోట్లు కూడా ఇవ్వలేదు
- నోటిఫికేషన్ సమయం లో రు 105కోట్లు కు ఎంపీ కలు
- అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్ )నెటవర్క్ హెల్ప్ లైన్

**టి మీడియా, ఫిబ్రవరి 6, హైద్రాబాద్ :**




ఆరు ఏళ్ళ క్రితం ఏర్పాటు అయిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు గత ప్రభుత్వం కాలం లో ప్రభుత్వం ఇచ్చిన, నిధులు ఖర్చు వివరాలు పై అధికార యంత్రాగం శ్వేత పత్రం రూపం లో విడుదల చేసి, పరిషత్ వెబ్ సైట్ లో కూడ ఉంచడం ద్వారా పరిషత్ భవిష్యత్ గురించి వాస్తవాలు తెలపాలని అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్ ) నేట్వర్క్ హెల్ప్ లైన్ కన్వీనర్ శనగ పాటి మురలీ కృష్ణ, రావుల పాటి శ్రీనివాసరావు, శివరాజు శ్రీ రమ కోరారు. ఏడాది కీ పరిషత్ కోసం రు 100కోట్లు ఇస్తామని గత పాలక పెద్దలు చెప్పి, ఆరు ఏళ్ళ లో కేవలంరు 250కోట్లు అంటే ఇచ్చారని వారి లెక్కలు స్పష్టంచేస్తు న్నాయి అన్నారు. ఖర్చు చేసాము అని చెపుతున్న వాటి లో సింహ భాగం పరిషత్ పాలక మండలి వారి ఖర్చులు కు, ఉన్న భవనాలు కు రక్షణ లేక పొగ నివాసం లు కు దూరంగా బ్రాహ్మణ సదన్ లాంటి వాటి కోసం,ఆ నిర్మాణం లు ప్రారంభం లు అట్ట హసం గా నిర్వహించడం కోసం విని యోగించారని ఆరోపణలు ఉన్నాయి. ఆ భవనాలు ఎంత మంది పేద బ్రాహ్మణ ల వారికీ ఇప్పటి వరకు ఉపయోగ పడ్డాయి, ప్రభుత్వ సొమ్ము తో నిర్మాణం చేసిన ఆ భవనాలు ఎవరి యాజమాన్యం లో ఉన్నాయి, వాటి తాజా స్థితి కూడా ఆ పత్రం లో పేర్కొనాలని కోరారు. గత ఎన్నికల నోటిఫికేషన్ కేషన్ ముందు హడావుడు ధరఖాస్తు లు స్వీకరించి . ఆ కొద్దీ కాలం లో రు 120కోట్లు రూపాయలు కు బెస్ట్ స్కిము, విదేశీ విద్య కోసం ఎంపిక లు చేసి ఖాతాల్లో డబ్బులు వేసే ప్రక్రియ నిలిపి వేత గత ప్రభుత్వ కాలం లో చెయ్యడం తో పాటు, మీరు పరిషత్ పథకం కు ఎంపిక అయ్యారు అని మెసేజ్ లు పంపిన విషయాలు ప్రతీ బ్రాహ్మణ డు గుర్తు చేసుకోవాలి అన్నారు..డబ్బులు పరిషత్ నుండి వవస్తాయి అనే భావన తో చాలా మంది పేద కుటుంబాల వారు అప్పులు చేసి పిల్లల చదువు కోసం విదేశాలకు పంపి ఇబ్బంది పడ్డున్నారు అన్నారు. బెస్ట్ పథకం కు ఎంపిక అయ్యాము సబ్సిడీ వస్తుంది అని ఉన్న ఉపాధి వదులు కొన్న వారు ఉన్నారు. ఎన్నికల లో లబ్ది కోసం 2023 అక్టోబర్ నుండీ పద్ధతి ప్రకారం బ్రాహ్మణ లును భ్రమాల్లో ఉంచి కొందరు పబ్బం గడువు కొన్నారు అన్నారు. ఇంత జరిగినా బ్రాహ్మణ సంఘాలు, నాయకులు అని చెప్పుకొనే కొంతమంది పరిషత్ భవిష్యత్తు ఏంటి అంటున్నా రు తప్ప, సమస్య కు కారణంలు వివరించక పొగ,పరిస్కారం కు ప్రయత్నం లు కూడా చేయటం లేదు, విషయాన్ని మరుగు పరచి రాజకీయం చేసే ప్రయత్నం లు సరి కాదు అని పేర్కొన్నారు.



## మహిళలు, చిన్నారుల రక్షణ, బాధితులకు అండగా భరోసా కేంద్రం

- భరోసా కేంద్రాలను వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర డిజిపి రవి గుప్తా ఐపిఎస్

**టీ మీడియా, ఫిబ్రవరి 6, రామగుండం:**

లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా, రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా మంగళవారం పెద్దపల్లి జోన్ లోని రంగంపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో సీసీసీ నస్పూర్ లో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాలని రాష్ట్ర పోలీస్ డిజీపీ రవి గుప్తాతో అడిషనల్ డిజీపీలు షికా గొయల్, మహేష్ భగత్ తో కల్సి వర్చవల్ ద్వారా జనగాంలో నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పెద్దపల్లి జోన్ డా.డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల జోన్ ఏసీపీ లు,పోలీసు అధికారులతో కలిసి శిలా ఫలాకాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుంది.ఇందులో భాగంగానే భాదితులకు

మిగతా 3లో...

# ఆర్థిక క్రమశిక్షణతో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- పలిమల మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకస్థాపనలు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం



**టీ మీడియా, ఫిబ్రవరి 6, పలిమాల :**

ఆర్థిక క్రమశిక్షణ తో ఆరు గ్యారెంటీల ను అమలు చేస్తామని, నిర్ణిత సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ తప్పనిసరిగా నెరవేరుస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాత్రి పలిమల మండల కేంద్రంలో బస చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి 3.5 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పలిమల మండల కేంద్రంలో రూ.65 లక్షల నిధులతో సమీకృత మండల కార్యాలయాల భవనం, రూ. కోటి 43 లక్షల నిధులతో ప్రాదమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణ పనులకు శంకుస్థపన చేశారు. అంతే కాకుండా పలిమల మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు, ఇదివరకు ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులకు రూ.90 లక్షల నిధులు కేటాయించగా రూ.32 లక్షల నిధులతో 2 అంగన్వాడి బిల్డింగ్ ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన అందించేందుకు తమ ప్రభుత్వం ఏర్పడిందని, మారు మూల ప్రాంతమైన పలిమల అభివృద్ధికి కట్టుబడి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒక వైపు మహారాష్ట్ర మరోవైపు చత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతాలుగా ఉన్న పలిమల మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మండల కార్యాలయాలు ఒకే చోట ఏర్పాటు చేస్తూ సమీకృత మండల కార్యాలయాల భవనాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో కోటి నలభై లక్షల పైగా ఖర్చు చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలకు 90 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని 32 లక్షలతో రెండు అంగన్వాడి కేంద్రాలు నిర్మిస్తున్నామని, మరో రెండు కేంద్రాలను త్వరలోనే నిర్మిస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళా సాధికారత సాధ్యమైందని, మారుమూల ప్రాంతాలలో ఉన్న మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితి ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచామని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మరో రెండు గ్యారెంటీలను త్వరలో అమలు చేస్తామని, ఇటీవల నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలను ఆమోదించామని, పేదలందరికీ త్వరలో ఈ పథకాలను అందజేస్తామని మంత్రి తెలిపారు. గతంలో ప్రభుత్వం ఏర్పడిన 36 రోజుల తర్వాత అసెంబ్లీ నిర్వహించిన వారు నేడు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం పట్ల అనవసరపు వదంతులు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అదేవిధంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని, ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ ను ప్రజలకే ఖర్చు చేస్తామని గత ప్రభుత్వం లాగా కాకుండా వృధా ఖర్చులను నివారిస్తామని మంత్రి తెలిపారు. మారుమూల ప్రాంతమైన పలిమల మండల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఒక ప్రణాళిక బద్ధంగా పలిమెల మండలాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అంతకుముందు పలిమెల మండలం నుంచి హన్మకొండకు ఎక్స్ప్రెస్ బస్సు నైట్ హాల్ట్ సర్వీసును మంత్రి ప్రారంభించారు. అనంతరం పంకన గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలల సందర్శించి విద్యా బోధన పద్ధతులను గురించి అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి, ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా బోధన, డిజిటల్ తరగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మరమ్మత్తులు చేసి, ప్రిన్సిపాల్ గది స్టాఫ్ రూమ్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఒక్క మసీదును కూడా వదులుకోం

- అసదుద్దీన్ ఓవైసీ



**టీ మీడియా, ఫిబ్రవరి 6, హైదరాబాద్:**

ఇక నుంచి ముస్లింలు ఒక్క మసీదును కూడా హిందువుల కోసం వదులుకోరు అని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. వారణాసిలోని జ్ఞానవాపి మసీదు కేసును దృష్టిలో పెట్టుకుని అసద్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ రాష్ట్రపతి భవన్‌ను రేపటి నుంచి తొవ్వడం ప్రారంభిస్తే, దాని కింద ఏదో ఒకటి దొరుకుతుందని, జ్ఞానవాపిలో వందల ఏండ్ల నుంచి నమాజ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బాబ్రీ మసీదు కేసుతో పోలిస్తే జ్ఞానవాపి వివాదం భిన్నమైందన్నారు. అయోధ్యలో రామమందిరం ఉన్న వద్ద గతంలో ముస్లింలు ప్రార్థనలు చేయలేదన్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జ్ఞానవాపి కేసులో న్యాయ పోరాటం చేస్తామని, ఈ కేసు ఎన్నటికీ ముగిసిపోదన్నారు. తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లు, టైటిళ్లను కోర్టుకు అందజేస్తామన్నారు. ప్రధాని మోదీపై భారతీయ ముస్లింలు విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. ఒకే ఒక్క ఐడియాలజీ కోసం ప్రధాని మోదీ తన రాజ్యాంగ విధుల్ని వినియోగిస్తున్నారని ఆరోపించారు.

## బిఆర్ ఎస్ సీనియర్ నేతకు సన్ స్ట్రోక్

- రచ్చకెక్కిన ఇంటి గుట్టు
- రేపోమాపో హస్తం గూటికి



**టి మీడియా, ఫిబ్రవరి 6, వరంగల్ బ్యూరో :**

అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీలో ప్రకంపనలు కొనసాగుతుంటే, ఇంకొక వైపు ముఖ్యనేతలకు ఇంటి పోరు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఇంట్లో రాజకీయ చిచ్చు రాజుకుంటోంది. ఆయన అన్న మాజీ మంత్రి తనయుడు సొంత బాబాయ్ పైనే తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇదే ఇప్పుడు ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌పై మాజీ మంత్రి ప్రణయ్ భాస్కర్ తనయుడు, వరంగల్ 60వ డివిజన్ %దీ=రా% కార్పొరేటర్ అభినవ్ బాస్కర్ సంచలన ఆరోపణలు చేశారు. 1998లో తన తండ్రి మాజీ మంత్రి ప్రణయ్ భాస్కర్ మరణానంతరం తల్లి త్యాగం చేస్తేనే తన బాబాయ్ వినయ్ భాస్కర్‌కు ఆ స్థానం దక్కిందని ఆరోపించారు. తన తల్లి త్యాగం వల్లే ఆయన ఎమ్మెల్యే అయ్యాడని విరుచుకుపడ్డారు. కానీ తన బాబాయ్ తనను అనుమానించి, అవమానించేలా ప్రవర్తించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రణయ్ భాస్కర్ అభిమానుల ఆత్మీయ సమావేశంలో ఈ ప్రకటన చేసి సంచలనానికి తెరలేపాడు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ పరకాల టికెట్ ఆఫర్ చేసిందని, కానీ బాబాయ్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తాను కూడా పోటీ చేయకుండా టికెట్ త్యాగం చేశారని తెలిపారు. కానీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓడిపోయిన బాబాయ్ తనపై చాలా అవమానకరంగా ఆరోపణలు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఓటమికి తాను కూడా కారణమని ఇతరుల వద్ద వ్యాఖ్యానించడం తనను బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు అభినవ్ బాస్కర్. ఆత్మగౌరవం లేనిచోట ఉండలేనని ప్రకటించిన అభినవ్ భాస్కర్, బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పడానికి డిసైడ్ అయ్యానన్నారు. రేపో మాపో తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. అభినవ్ భాస్కర్ ఆరోపణలతో హనుమకొండలో ఒక్కసారిగా ఆసక్తికర చర్చ మొదలైంది. బాబాయ్ %--% అబ్బాయ్ రాజకీయ విమర్శలు ఇప్పుడు జనంలో చర్చగా మారాయి.

## మాజీ ఎమ్మెల్యే అంతిమ యాత్రలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 6, సుల్తానాబాద్ :**

సోమవారం అనారోగ్యంతో స్వర్గస్తులైన మాజీ ఎమ్మెల్యే కీ.శే. బిరుదు రాజమల్లు అంతిమ యాత్రలో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని పాడే మోసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించి బిరుదు రాజమల్లు కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.


## పూర్వ విద్యార్థుల సహకారం అమూల్యమైనది



**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**

పూర్వ విద్యార్థుల సహకారం పాఠశాలలకు అమూల్యమైనదిగా పట్టణ హరిజనవాడ హై స్కూల్ హెచ్.ఎం ఎస్.చంద్ర శేఖర్ అన్నారు. 1999-2000 ల సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మైక్ సెట్ సౌండ్ సిస్టంను తాము చదివిన హరిజన వాడ హై స్కూల్ కు బహుకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్.ఎం చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. 23 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు ఈ పాఠశాలకు కావలసిన వనరులను గుర్తించి వాటిని సమకూర్చడం అభినందనీయం అన్నారు. దాదాపు 20 వేల రూపాయల విలువ చేసే మైక్ సెట్ సౌండ్ సిస్టంను,పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పాడ్స్,పెన్స్ పూర్వ విద్యార్థులు అందజేశారు.ఇలాంటి సంస్కార వంతమైన కార్యక్రమాలు విద్యార్థులకు సమాజానికి స్ఫూర్తి వంతంగా నిలుస్తాయని హెచ్ ఎం చంద్ర శేఖర్ అభిప్రాయ పడ్డారు. పూర్వ విద్యార్థులు స్వాతి మహ్మద్ ఆరిఫ్, నవీన్ అబు బాకర్ మాట్లాడుతూ తమ పాఠశాల ఇక్కడ చదివిన విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు సాధించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈనాటి కార్యక్రమంలో ప్రముఖ కవి జనజ్వాల, సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,గాయకుడు సత్తార్,గంధం నాగరాజు, ఉపాధ్యాయులు విజయ భాస్కర్,మధు సూదన్ రెడ్డి,రంగన్న, రుక్నుద్దీన్, అరవింద్, బిచ్చారెడ్డి, సులోచన, అరుణ, గౌసియా బేగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల దేశవ్యాప్త సమ్మె కు జేఏసీ పిలుపు



**టీ మీడియా, ఫిబ్రవరి 6, రామకృష్ణాపూర్ :**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో మంగళవారం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆర్కెపి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ కి ,ఓసి మేనేజర్ కి నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కాంట్రాక్టు కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం జేఏసీ పిలుపునివ్వడం జరిగింది. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ,వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కాలరాయాలని చూస్తుందన్నారు. 12 గంటల పని విధానంతో కార్మికులను వెట్టిచాకిరి చేయించాలని కుట్టలు చేస్తున్నారు. సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలను అమలు చేయకపోగా జాతీయ కనీస వేతనం 178 రూపాయలు ఇవ్వాలంటూ నిర్ణయం చేయడం కార్మికులను నిలువున ముంచడమే అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దూలం శ్రీనివాస్ సిఐటియు ,గడ్డం సంతోష్ పాల్గొన్నారు.

## సమ్మె నోటీసుకు యాజమాన్యాలు సహకరించాలి

- ఐఎన్టియుసి అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య



**టి మీడియా, ఫిబ్రవరి 6, హుజూర్ నగర్ :**

హుజుర్ నగర్ పట్టణంలో మంగళవారం పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ (ఐఎన్టీయూసి అనుబంధం) అధ్యక్షులు సలిగంటి జానయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ మిల్లుల ఆవరణం లో జరిగిన సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఫిబ్రవరి 16న ఆల్ ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకుల పిలుపు మేరకు అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరు కూడా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్టీయూసి పిలుపునిచ్చిందని అన్నారు. సమ్మె నోటీసు అందుకున్న యాజమాన్యాలు బందుకి సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు కొమ్ము కాస్తు కార్మిక వర్గాన్ని అణిచివేసేందుకు కుట్రలు చేస్తుందని అని అన్నారు. కార్మిక చట్టాలను సవరణ చెయ్యాలని చూస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు తమ శక్తిని చూపిస్తారు అని మోదీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి జిల్ల నాయకులు చింతకాయల రాము. యూనియన్ జనరల్ సెక్రటరీ మేకపోతుల వీరబాబు. కాకిలేటి సుబ్బారావు, ఇంటి తిరుపయ్య, గడ్డం నాగరాజు, శీలం రాజు.చల్ల శ్రీను, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి యువశక్తి ఫౌండేషన్ క్యాలెండర్, లోగోను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవలను నిత్యం తను మీడియాలో ప్రత్యక్షంగా చూస్తున్నానని, యువశక్తి ఫౌండేషన్ సేవలు అద్భుతం అని అభినందించారు.ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ.. నియోజకవర్గానికి సంబంధించి చాలామందికి రక్తదానంతో పాటు పేద విద్యార్థులకు చదువుకు అండగా నిలిచామని ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి యువశక్తి ఫౌండేషన్కు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే, మేఘరెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, స్టేట్ ప్రెసిడెంట్ గొబ్బురు నవీన్, ఫౌండేషన్ స్టేట్ ప్రధాన కార్యదర్శి రవికుమార్ ,వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్,గణేష్, శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ చందు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ బాలకృష్ణ పాల్గొన్నారు.

## పాఠశాలలో శాస్త్రవేత్తకు ఘన నివాళులు



**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండలం కేంద్రం కె ఎన్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, కె ఎన్ ఆర్ నవోదయ సైనిక్ అకాడమీ, లలితా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రుక్మేందర్, టీచర్లు, చిన్నారులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జయంతి జోసెఫ్ ప్రీస్ట్ లీ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పించారు. విరామ సమయంలో విజ్ఞానం వైపు అడుగులు అనే అంశంలో బాగంగా చిన్నారులు ఉపన్యాసాలు ఇవ్వటం తో పాటు నడవాలి గెలవాలి నీ కొరకే నీవు అనే మోటివేషనల్ సాంగ్ ను ఆలపించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్ మాట్లాడుతూ జోసెఫ్ ప్రీస్ట్ లీ ఆంగ్ల శాస్త్రవేత్త, తత్త్వవేత్త, రాజనీతిజ్ఞుడు. వాతావరణం లో సహజంగా కొద్దిగా మాత్రమే లభించే ఆక్సిజన్ ను ప్రయోగ శాలలో కృత్రిమంగా తయారు చేసే విధానాన్ని కనుగొన్నది ఇతనే , కార్బన్ మోనాక్సైడ్ మరియు నైట్రస్ ఆక్సైడ్ లను కూడా ఈయనే ఆవిష్కరించారు. హిస్టరీ అండ్ ప్రెజెంట్ స్టేట్ అవ్ ఎలక్ట్రిసిటీ గ్రంథంతో పాటు తన జీవిత కాలంలో మొత్తం 150 పుస్తకాలు రాశారని పేర్కొన్నారు. అబ్దుల్ గఫార్ ఖాన్ జయంతి సందర్భంగా ఆహింసాత్మక వ్యతిరేకత జీవిత కాలం శాంతివాదానికి ప్రసిద్ధి చెందిన రాజకీయ ఆధ్యాత్మిక నాయకుడు. అతని సారూప్య భావజాలం మహాత్మా గాంధీ తో సన్నిహిత స్నేహం కారణంగా సరిహద్దు గాంధీ అని ది ఫ్రాంటియర్ గాంధీ అని బిరుదును సొంత చేసుకున్న వ్యక్తి అని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్ మాట్లాడుతూ చిన్నారులు ఆదివారం జరిగే పరీక్ష లో విజయం సాదించే దిశగా చిన్నారులు ఇష్టంతో కష్టపడి చదవాలని పరీక్షలను ఆత్మవిశ్వాసం తో ఎదుర్కొవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్, టీచర్లు అత్యధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



**టీ మీడియా , ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం వనపర్తి లోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తూ బాల్క సుమన్ యొక్క దిష్టిబొమ్మని దగ్ధం చేసి చెప్పుల దండ వేసి చెప్పులతో కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ఖబర్దార్ ప్రత్యక్షంగా వెతికి మరి చెప్పల దండ వేసి తంతం అని హెచ్చరించడం జరిగింది. పట్టణ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో ఇలాంటి మాటలు సరికాదు అని దళిత నాయకుడు కాబట్టి దళితుల మీద మాకు అభిమానం ప్రేమ గౌరవం ఉన్నందున దళితుల గౌరవాన్ని నీవు అగౌరవ పరుస్తున్నవు. కాబట్టి నీవు దళితుడవై ఉండి ఒక దొరకు ఊడిగం చేస్తూ బానిసవై పోయినవ్ కాబట్టి నువ్వు ఏం చేసినా సరిపోదు ఒకసారి నీ బతుకును గుర్తుకు తెచ్చుకో బిడ్డ నీవు ఓయూలో ఏం దంధలు చేసినావు అన్ని మాకు తెలుసు కాబట్టి సంస్కారం ఉన్న వ్యక్తులం కాబట్టి సంస్కారంగా మాట్లాడుతున్నాం. మరొక సారి రేవంత్ రెడ్డి పైన గాని కాంగ్రెస్ ప్రభుత్వం పైన గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే దళిత సమాజమే నిన్ను నడిరోడ్డు మీద బట్టలిప్పి గుర్తు పెట్టుకో ఖబడ్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి సమన్వయకర్త లక్కాకుల సతీష్,బ్రహ్మం విభూది నారాయణ, చీర్ల సత్యం సాగర్, మధు గౌడ్, యాది, ఎరుపుల రవికుమార్ యాదవ్, ముఖ్య నాయకులు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్యా నాయక్, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ గంధం కృష్ణబాబు, ఓయూ ఉద్యమకారుడు ఎం పురుషోత్తం, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, దేవన్న నాయుడు, జి జె శ్రీనివాసులు, చీర్ల గోపాల్ , రంజిత్ కుమార్, ప్రకాష్ రెడ్డి, అరుణ్, చాణిక్య, కూరగాయల రవి, మండల నాయకులు రఘుపతిరావు, రాజు, విజయ్, వెంకటేష్, అర్జున్, శ్రీనివాసులు, నరేందర్, నరేష్, కుర్మయ్య, శాంతన్, కృష్ణ, సూరి, అంజి కుమార్, చింతల బాబు, ఆర్ బి రవి సాగర్, కార్తీక్, ఈశ్వర్ గౌడ్, చీర రమేష్, చిర్ల అంజి సాగర్, శశాంక్ సాగర్, వినయ్ కుమార్, వాసిన్ ఇమ్రాన్, భాస్కర్, రియాజ్ ఓవర్, జిమెయిల్ యాసీన్, సోహెల్, మహేష్ యాదవ్, చుక్క ఆకాష్, బోయ్య మురళి, వీరపోగు శ్రీనివాస్, చంద్రయ్య, రాములు, అంజి, పజిల్, ఎస్ మౌలాలి, లతీఫ్, ర్యాలీ కందికోట శీను, సురేష్ కుమార్, తదితరులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహహింస కేసులో నిందితుడికి శిక్ష : ఎస్పీ




**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**

పోలీస్ స్టేషన్ వీపనగండ్ల 1. కేసు నెంబర్ 39/ 2019 యూ /సెక్షన్ 306,498-ఏ, ఐపీసీ కోర్టు కేసు నెంబర్ (ఎస్ సి ) 229/2021. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఈ కేసు యొక్క వివరాలు తెలుపుతూ 2019, 26 సెప్టెంబర్ ఉదయం 07.30 గంటలకు ఎస్ఐకి ఒక అమ్మాయి కాల్చుకొని ఉన్నది అని తెలియగానే వెంటనే ఎస్ఐ వీపనగండ్ల గ్రామానికి వెళ్లి కాల్చుకున్న అమ్మాయి పేరు దయ్యపు శివమ్మ భర్త దయ్యాపు శివ గ్రామము వీపనగండ్ల అని తెలుపుతూ ఎందుకొరకు కాల్చుకున్నావు అని వీపనగండ్ల ఎస్సై వాహిద్ అలీ బేగ్ అడగగా నా యొక్క భర్త శివకుమార్ రోజు తాగి వచ్చి నన్ను నానా చిత్రహింసలకు గురి చేస్తున్నాడు నీవు ఎందుకు బతికి ఉన్నావు అని రోజు తిట్టేవాడు అట్టి బాధలు భరించలేక నేను ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని అంటించుకొన్నాను అని వాంగ్మూలం రికార్డు పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయనైనది ఇట్టి ఫిర్యాదు క్రైం నెంబర్ 39/2019 %బ/ం% ఉమెన్ బొర్న్ గా అప్పటి ఎస్ ఐ వహీద్ అలి బెగ్ ఎఫ్ఐఆర్ చెయ్యగా, ఎస్సై కేసు ఇన్వెస్టిగేషన్ చేసి ఇట్టి సెక్షన్ అల్టేశాన్ మెమో వేస్తూ గృహ హింస కేసులో వీపనగండ్ల గ్రామానికి చెందిన దయ్యాపూ శివ తండ్రి రామకృష్ణ గ్రామము వీపనగండ్ల పైన %బ/ం% 306,498-ఏ ఐపీసీ చార్జ్ షీట్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు లో వేయడమైనది అప్పటి నుండి వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఈ కేసు కేసు నడుస్తున్నది 17 సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య కోర్టు కానిస్టేబుల్ రాజేందర్ సాక్షులను జడ్జి ముందర ప్రవేశపెట్టి వాదోపవాదములు విన్న ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి బి. రజిని కేసు నేరస్తునీపై నేరము రుజువు కావడంతో నేరస్తునికి అరు సంవత్సరాల శిక్ష విధిస్తూ రెండువేల రూపాయల జరిమానా విధించడం జరిగినది. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆదేశానుసారం సీఐ వనపర్తి, ఎస్సై వీపనగండ్ల కోర్టు వర్టికల్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఏఎస్ఐ భాష సాక్షులను కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటివేట్ చేయడం జరిగింది.నేరస్థులకు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య, తన వాదనలు వినిపించారు, కోర్టు కానిస్టేబుళ్లు రాజేందర్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ సహకరించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

- గుండె ఆపరేషన్‌కి రక్తదానం చేసిన వెంకటేష్



**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**

హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్లో నాగన్న అనే పేషెంట్ గుండె ఆపరేషన్ కోసం అడ్మిట్ కావడం జరిగింది. అతనికి అత్యవసరంగా %దీ%ం పాజిటివ్ రక్తం కావాలని డాక్టర్లు తెలుపగా, తాటిపాముల గ్రామానికి చెందిన సుంకరి వెంకటేష్ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది.ఆపద సమయంలో రక్తం ఇచ్చి ఆదుకున్న వెంకటేష్ కి మరియు నేస్తం ఫౌండేషన్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. యువత మేలుకో-రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి.

## ఉత్తమ యోగ అవార్డు పొందిన సంతోష్



**టీ మీడియా, ఫిబ్రవరి 6, గోదావరిఖని:**

ఆర్ఎఫ్ సిఎల్ శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు ఉత్యం సంతోష్ ఉత్తమ యోగ అవార్డు పొందారు. 2024 తెలంగాణ రాష్ట్ర పురస్కారాలు పురస్కరించుకొని దేవ కళాబృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బిట్ బిట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ఉత్తమ యోగ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ అవార్డును కళా రంగం, వైద్యరంగం, విద్యా రంగం, స్వచ్ఛంద, సామాజిక రంగాల్లో పలు సేవలు అందించడంతో పాటు మార్గదర్శకులకు ఈ అవార్డును అందజేయనున్నారు. ఇందులో భాగంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ తరగతులు నిర్వహించి ప్రత్యేక మన్ననలు పొందినందుకు గాను ఈ అవార్డు అందజేసినట్లు సంతోష్ తెలిపారు. తెలుగు ఉపాధ్యాయున్ని పాఠశాల ఏజీఎం డిఆర్ కె రావు, ఉపాధ్యాయులు రమేష్, తిరుపాల్,స్రవంతిలు ప్రత్యేకంగా అభినందించారు.



## అంతర్రాష్ట్ర దొంగలను పట్టించిన నిఘానేత్రాలు

**టీ మీడియా, ఫిబ్రవరి 6, పెద్దపల్లి :**

జనవరి 31 2023 రోజున టీచర్స్ కాలనీలో ఎర్రవెల్లి ప్రభాకర్ రావు ఇంటి తాళం పగలగొట్టి వారి ఇంటిలో నుండి బంగారు ఆభరణాలు దోచుకుని వెళ్లిన అంతర్రాష్ట్ర దొంగలైన మనిగండ్ల విజయకుమార్ అలియాస్ చిన్న, కుతుబుల్లాపూర్ హైదరాబాద్ స్వస్థలం రాఘవ పురం సిద్దిపేట, మీరు పూరి రాజు సమ్మయ్య పొట్లపల్లి గ్రామం మొగలపల్లి మండలం భూపాలపల్లి జిల్లా అను వారిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని వారి వద్ద నుండి బంగారు ఆభరణాలను స్వాధీనపరచుకొని రిమాండు కు పంపించడం జరిగిందన్నారు. కేసు చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు పెట్టుకుని నేర రహిత పెద్దపల్లి పట్టణంగా తీర్చిదిద్దాలని పోలీసు వారు కోరారు.



## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..50 ఇళ్లు దగ్ధం

**టి మీడియా, ఫిబ్రవరి 6,హర్దా :**

మధ్యప్రదేశ్‌లోని హర్దా జిల్లా సమీపంలోని మగర్ధ రోడ్డులో ఉన్న అక్రమ బాణసంచా ఫ్యాక్టరీలో ఇవాళ ఉదయం పేలుడు సంభవించి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలో బాణసంచా తయారీకి ఉంచిన గన్‌పౌడర్‌కు తాకడంతో మంటలు కొద్దిసేపటికే భారీ రూపం దాల్చాయి. సమీపంలోని 50కి పైగా ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో ఆ ప్రాంతంలో గందరగోళ వాతావరణం నెలకొని అక్కడికి పరుగులు తీశారు. ఫ్యాక్టరీ నుంచి భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ప్రస్తుతం తెలియరాలేదు.. పేలుడు సంభవించిన సమయంలో ఫ్యాక్టరీలో 100 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. గాయపడిన వారిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఘటనా స్థలం దగ్గర పోలీసు బలగాలను మోహరించాయి. ప్రస్తుతం ఫ్యాక్టరీకి వెళ్లే దారిలో బారికేడ్లు వేసి సామాన్య ప్రజల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాడు.

